The First Telugu Bi weekly in Andhra Desa, The only Telugu News Paper, for H. E. H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

103175

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర మాఘ బ॥ ౧౨ శనివారము 14-2-31 { సంచిక ౭౫

శ్రీ కృష్ణ దేవరాయలు

శ్రీ యుత ఆర్. సుబ్బారావుగారు

ఎం. ఏ. ఎల్. టి

(౯౪ సంచిక తరువాయి)

రాజనీతి

ఇతని రాజనీతి గురించి యాముక్తమాల్యద ప్రశంసనీయము అను ధన సిద్ధమని చెప్పవచ్చును. ఆముక్తమాల్యదలో నాల్గవాశ్వాసములో చాల భాగమిది బోధించి యున్నది. ఆతని యుద్ధము పద్ధతిని సూచించుచున్నది. రాజ్యభారము వహించుటలో, జాగ్రత్తవడి శత్రువుల జయించుటే ప్రధానముగా లేదు. వారినందరిని గమనించి జాగ్రతతో నుండువాడు విదేశీయుల అన్నను బహుసౌఖ్యముతో నుండువాడు స్వపక్షశత్రువుతో యుద్ధమున శీఘ్రపతన మిత్రత్వము వహించువాడు శత్రువు పడ్డాక బోక. శత్రువుతన వద్దకు వచ్చునట్లు చేయువాడు అన్ని వైపుల బంధింపబడ్డ శత్రువుని చంపక సందేశము లేనివాడు. యుద్ధమునగాని పట్టుకొనిన శ్రీ లను పూర్వప్రకారము గౌరవసౌఖ్య స్వేచ్ఛల నిచ్చువాడు. శత్రురాజ్యముల పద్ధతిమయిన సైన్యయాత్రలే పంపించుచుండువాడు వీరి విప్లవము పద్ధతి విలసిల్లుచున్నది.

పరిపాలన

వీరి పరిపాలనా శాస్త్రమును గమనించుతూ యానందమును కలిగించును. వీరు రాజనీతిజ్ఞానము వెల్లడించును.

౧ రాజ్యమును విభజించి మన ప్రస్తుత రాజ్యపరిపాలనలో సంపూర్ణముగా వీడ్చి నిర్మించెను. ఈ మండలేశ్వరులు నుంచి సహాయముచే పాలించుచుండిరి.

౨ వారికి స్వతంత్ర కాలేజీలు చేసుకొనుట, పన్నులు కట్టించియుట మొదలగు హక్కులున్నవి

౩ ప్రజా రక్షణకు వారే జవాబు దారీలు,

౪ ఆదాయములో ౩౦ పాళ్లకు ౧౫ పాళ్లు రయితు కింది మొదలగు ఖర్చుల కనియు ౫ పాళ్లు రాజుకనియు ౧ పాలు బ్రాహ్మణులకనియు 1 1/2 పాళ్లు దేవునికనియు, 7 1/2 పాళ్లు రయితుకొరకు కనియు కేటాయించెను. ఈ పన్నులు కాసులలో గాని పంటలో గాని (Payment in kind or coin) యిచ్చుచుండిరి.

౫ రాజ్యశాఖల ద్వారాయీ పన్నుల నిర్ణయించుచుండెడివారు

౬ అనేక పన్నులుండెను, వివాహ పన్నులనియు, భక్తి పన్నులనియు, వృత్తి పన్నులనియు, ఘాటీ పన్నులనియు, జంతువుల పన్నులనియు బళ్ల పన్నులనియు, ఉప్పు పన్నులనియు పచికల పన్నులనియు, తేవుల పన్నులనియు, రక్షకభటుల పన్నులనియు, మంగలి పన్నులనియు, ఆస్తి పన్నులనియు, మరియు వివాహపు పన్నులనియు, పలుతెరగులుండెడివి. రాయలవారు వివాహపు పన్నుల రద్దుచేసిరట. ఇన్ని పన్నులున్నను దేశమంతయు ఐశ్వర్యము చేతను, సుఖము చేతను తులతూగుచుండెను. ప్రజలకు కష్టము అసంతృప్తి యుండెడిదిగాదు. ఆ కాలపు ఐశ్వర్యము నాణెములను బట్టి మనము గ్రహింపవచ్చును.

౭ బంగారు నాణెములు వెండినాణెములు ప్రచారము, వరహా పెద్ద వరహాయు, బంగారు నాణెములు యుండెడివట. అందే బంగారు నాణెములే ముఖ్యముగాను ప్రబలముగాను నుండెడివి. దేశమున్నంతయు బంగారముతో నిండియుండె వెలయు గంగ యమునల శాస్త్రజ్ఞులూ వారింప గలరు.

౮ పంట కాలువలు, చెరువులు మూలముగా యితడు వ్యవసాయవృద్ధి చేయుచుండెను. ౧౫౨౧ లో నితడు కొర్రగల్లు వద్ద యానకట్ట కట్టినట్లును, ఇంకొక చెరువుకొరకు గోవా నుండి పోర్చుగీసు ఇంజనీరును రప్పించినట్లును తెలియుచున్నది.

౯ అనేకమంది విదేశ బాటసారులు వర్ణించిన దానిని బట్టి ఆ కాలములో విదేశ వ్యాపారము స్వదేశ వ్యాపారము విరివిగా జరుగుచుండినట్లు మనకు తోచును. భట్కల్ గోవా అంకోలా, మిర్జియో, హొన్నావర్ బక్కల్లు, మంగళూరు బ్రేసిలూర్ రేవుల ద్వారా వ్యాపారము జరుగుచున్నట్లున్నది. పట్టింపబడినది అన్ని విధముల సరకులు విలువైన వజ్రములు, రత్నములు, పికిలములు పచ్చలు ముత్యములు. గుర్రములు ఏనుగులు పట్టువస్త్రములు సకలధాన్యములు, బాగా అమ్మబడినట్లు వర్ణించుచున్నారు.

౧౦ ఇదిగాక అతడు రమ్యమైన వీధుల కట్టించినట్లును, బాటసారులకు సత్రములు కట్టించినట్లును, బాటసారులకు సహాయము లేర్పరచినట్లును, నీడకు చెట్లు పాతించుట మొదలగు కార్యములు చేసినట్లును, బళ్ల సదుపాయములు రాకపోకల కేర్పరచినట్లును తోచుచున్నది.

దానకర్ణుడు

ఇతడు దానకర్ణుడని యితని కీర్తి మహాత్మ్యములు, కర్ణములుగా కవులెల్లరు వర్ణించియున్నారు. వీనిని బట్టి యితడు గొప్ప యోధుడని చెప్పడమేగాక, దానవీరుడు దయావీరుడు, రాజనీతిజ్ఞుడు అని తెలియుచున్నది. విస్తార రాజ్యమును సంపాదించి కౌశల్య వైభవముతో సకల జన రంజకముగ నేలెను.

కవి

సాధారణముగా లక్ష్మీ సరస్వతు లొకచోట నుండుట లేదని చెప్పుదురు. కాని యితనియందు విద్యయు సిరియు గలవు. సంస్కృతాంధ్రములందు సమాన పాండిత్యము గలవాడు. ఆముక్తమాల్యదలోని పద్యములన్నియు, యీతని "మదాలసచరిత్ర" "సత్యభామా పరిణయము" మొదలగు సంస్కృత ప్రబంధములు రచించినట్లు తెలియును. ఈతని ఆముక్తమాల్యదలో నూతన కవి పంక్తులు, వర్ణనా వైచిత్ర్యము, శబ్దశోభ స్వాభావిక వృత్తములు. రసపోషణము అత్యాశ్చర్యకరముగా నున్నది. ఇతని కవితా గౌరవము నూహింపదగును. ఆంధ్ర గీర్వాణ సాహిత్యములందు సమగ్రపాండిత్యము గలవాడు అని చెప్పవలెను. సారస్వత సేవయందు ఉత్సాహము, సాహిత్య అభిమానము, ఇతనికి ప్రపంచమున సర్వత్ర విఖ్యాతి గలిగించి కవితాపోషకునిగా పేరు గలిగించెను.

కవిపోషణము

ఇట్టి పండితుడు, ఇట్టి దానవీరుడు కవుల పోషకుడు యగుట ఆశ్చర్యము కాదు. ఇతడు విద్యాధికారుడు, విద్వత్ప్రియుడు. పండితులను, కవులను మరి యితర సమర్థులను ఆదరించుచున్నట్లు తెలియుచున్నది. భోజరాజాదుల ప్రభుత్వములు సంస్కృతభాష కట్టివో లాటిన (Latin) కు అగస్టస్ (Augustus) పాలన యట్టిదో రాయలవారి కాలము తెలుగున కట్టి శుభప్రదమే. ఇతని కాలమందు ఆంధ్ర వాఙ్మయములో నొక నూతన దృష్టి వెలువడినది. రాజరాజ నరేంద్రుని కాలములోను మనుమసిద్ధి మహారాజుని కాలములోను తెనుగుభాష పోషింపబడినది. కాని యీ మన కాలములో దానికి కలిగిన ఔన్నత్యము మరియెప్పుడును లేదు. అంతకుపూర్వము సంస్కృత గ్రంథములు తెనిగించుటయే మాత్రమే జరుగుచుండెను. కాని కృష్ణదేవరాయల కాలమున సంస్కృత గ్రంథకథలను తీసుకొని స్వతంత్రించి కావ్యరచన లక్ష్యముగా నుంచుకొని రసపోషణ ప్రధానముగా నెన్నుకొని కవులు తెలుగువసను వన్నెదెచ్చిరి. అప్పుడే ఆయన యాస్థానమందు అష్టదిగ్గజములను ప్రసిద్ధికవులుండెడివారు, "ఆంధ్రభోజ" యను నామము వీరివి కలుగుటకే కలిగెను.

(సశేషము)

హైదరాబాదు

తోటపంటల-కుక్కుటముల ప్రదర్శనము

౧౯౩౧ (౧౩౪౦ ఫసలి)

౨౪, ౨౫ ఫిబ్రవరి ౧౯౩౧ (౨౨, ౨౩ ఖుర్దాద్ ౧౩౪౦ ఫ)

పోషకులు

రాజా రాజాయాన్ రాజా సర్ కృష్ణప్రసాదు మహారాజాబహాదురు, యెమినుస్సల్తనత్, కే. సి. ఐ. ఇ., జి. సి. ఐ. ఇ., ప్రభుత్వ ప్రధానామాత్యులు

సంఘము

అధ్యక్షులు

హైదరాబాదు వాణిజ్య, పారిశ్రామిక శాఖల డైరెక్టరు జనరలును, సెక్రటరీలును నగు బి. ఎ. కాలిన్సుగారు సి. ఐ. ఇ. ఐ. సి. ఎస్

సభ్యులు

(౧) నిజాముద్దీన్ హైదరు సా॥ తాత్కాలిక వ్యవసాయ శాఖాధ్యక్షులు
(౨) డాక్టరు సయ్యదు హామిదలీ సా॥ ఎల్. ఆర్. సి. పి. అండు ఎస్. (ఎడిన్) "డి పి.ఎచ్.(క్యాంటబు) పురపాలక శాఖ కమీషనరులు
(౩) ఆర్. కె. భిడేగారు వ్యవసాయ శాఖయొక్క వృక్ష శాస్త్రజ్ఞులు.
(౪) మెహరు అలీ ఫాజిలు సా॥ ఎల్. సి. ఇ. ఎ. ఎమ్. ఐ ఇ, నగరాభివృద్ధి శాఖ సూపరింటెండెంటు ఇంజనీరులు.

(౫) రాజాబహాదురు వెంకటరామారెడ్డిగారు ఒ. బి. ఇ. నగరకొత్వాలు

జనరల్ సెక్రటరీ

ఎం. అబ్దుల్ మజీదు సా॥ బి. ఏ., హైద్రాబాదు వ్యవసాయ శాఖ ఇంజనీరులు

సహాయకార్యదర్శి తోటపంటల ప్రదర్శనశాఖ.

ఎమ్. ఆర్. సిద్ధారామయ్యగారు ఎఫ్, ఆర్. ఎచ్. ఎస్. (లండన్) వ్యవసాయ శాఖ హార్టికల్చరల్ సర్వే ఆఫీసరు

సహాయకార్యదర్శి కోళ్ల ప్రదర్శనశాఖ.

టి. ఎ. దేశముఖు గారు వ్యవసాయశాఖ కోళ్ల సర్వే అసిస్టెంటు

తోటపంటల శాఖా నిబంధనలు

ఈ నిబంధనలలో ముఖ్యమైనవి దిగువ ముద్రితములు —

(౧) ఈ ప్రదర్శనమునందు నిజాం రాష్ట్రములో నుత్పత్తియగు వస్తువులే ప్రదర్శింపబడును. ప్రభుత్వముయొక్కయు లేక పురపాలకసంఘముయొక్కయు ఉద్యానవనములనుండి ప్రదర్శనార్థము పంపబడిన వస్తువులకు బహుమానము లీయబడవు. కాని ఆవస్తువుల ప్రాశస్త్యతను బట్టి వీరికి అధికారపత్రము (సర్టిఫికేటు) లివ్వబడును.

(౩) పెద్ద ఆకులుగల చెట్లపొదలు (Large Foliage groups(రెండు దినములకు ముందు తయారుచేసి అమర్చవలయును.

(౪) పోటీకొరకు తయారుచేసిన మొక్కలను ౧౩౪౦ ఫసలీ ఖుర్దాద్ ౨౧ వ తేదీకి సరియగు ౧౯౩౧ సం॥ ర ఫిబ్రవరి ౨౩ వ తేదీ నాటి సాయంత్రము ఆరు గంటలకు పూర్వము ప్రదర్శనశాలలో చేర్చవలయును.

(౫) శాఖనుండి వేరుపరుప బడిన పుష్పములు [Cut flowers] పోటీ కొరకు ఉండినట్లైన ౧౩౪౦ ఫసలి ఖుర్దాద్ ౨౨ వ తేదీకి సరియగు ౧౯౩౧ సం॥ ర ఫిబ్రవరి ౨౪ వ తేది మధ్యాహ్నము పన్నెండు గంటల వరకు ప్రదర్శన శాలలో చేర్చవలయును.

(౬) ప్రదర్శనా వస్తువుల సంఖ్యను నియమించిన తీరున వానికన్న నెచ్చు సంఖ్యను చేర్చుకొనుటకనుజ్ఞనొసగబడదు. వానిని పోటీనుండి తీసివేయబడును.

(౭) ఒకే జాతియొక్క ఒక చెట్టుమాత్రమే నుంచుటకై నిర్ణయింపబడినట్లైన ఒకేజాతి లేక ఒకే విధము వృక్షములు ఒకటికన్న హెచ్చుగా వచ్చినయెడల వానిని పోటీనుండి తీసివేయబడును.

నోటు: ఈ ప్రదర్శనార్థము "జాతి" "విధము" అను పదముల భావము దిగువవానివలన దెలియనగు:—

ఆకులుగల మొక్కలు (Foliage Plants):- డెఫెన్ బాచియా (Deiffenbachia) మరంటా [Maranta] అనునవి నానాజాతులు. ఎం. జెబ్రినా [M. Zebrina] ఎమ్ కిర్కి (M,Kirkii) ఎమ్. నిటిడా (M, Nitida) అనునవి ఈ మరంటా (Maranta)యొక్క వేరు వేరు విధములు.

పుష్పములు:— క్రిసాంథిమమ్ (Chrysanthemum) డహాలియా (Dahlia) గులాబు (rose) అనునవి నానా జాతులు. మార్షల్ నీల్ (Marechalneil) క్రింసన్ రాంబ్లర్ (Crimson Rambler) లాఫ్రాన్సు (La France) ఇవి గులాబీ పుష్పముయొక్క వేరే వేరు విధములు.

ఫలములు:— నారింజ, ద్రాక్ష, సేవు అనునవి నానాజాతులు.

రిబ్స్టన్ పిప్పిన్ [Ribston Pippin] బ్లెన్‌హీం ఆరెంజ [Blen) hiem Orange] రోంబ్యూటి [Rome Beauty] అనునవి సేవుయొక్క నానావిధములు.

కూరగాయలు: బీన్ (Bean) బటాణా (Pea) కాబేజ (Cabbage) అనునవి నానాజాతి కూరగాయలు. షుగర్ లోఫు (Suger Loaf) చాంపియన్ డ్రంహెడ్ (Champion Drumhead) ఎన్ఫీల్డు మార్కెటు (Enfield Mark et) అనునవి గోబీయొక్క విధములు.

(౮) శృంగార పుష్పములు కాక ఒకటే తోటలోని రెండు ప్రదర్శన వస్తువులు ఒకటే సముదాయములోని రెండు వేరు నామములుగలవి పెట్టుటకు సెలవు ఇవ్వబడ జాలదు. వేర్వేరు తోటలలోని వస్తువులను కూర్చి ఒకటే నామము క్రింద చేర్చుటకుకూడ సెల వొసగబడదు.

(౯) ప్రదర్శింపనట్టి వస్తువులను ఏదేని అభ్యంతరము కలుగునట్లు అమర్చుటయు అవసరముకన్న హెచ్చు ఒకచో కూర్చుటయు వానియందుగల లోపములను గన్పట్టకుండునట్లు అమర్చుటయు లేక కృత్రిమ పద్ధతులపై నిలువుటయు, ఇన్నగునవి ప్రదర్శింపబడు వస్తువులకు లోపములుగ పరిగణింపబడును. ప్రకృతిసంబంధమైన యుక్తి తోడి నిపుణతతో కూర్చికొనిన అమర్పుపద్ధతికి, ప్రాముఖ్యతయొసగబడును. సముదాయము నుంచుటకుగాను నుపయోగించు పెట్టెలు, తొట్లు, మున్నగు వానిని కనుపడకుండ ఆకులతో కప్పియుంచవలయును.

(౧౦) ఏ మొలకలపై వాని సరియగు నామముగల పత్రములు వ్రాయబడియుండునో ఆమొక్కలకే ప్రాముఖ్యత యొసగబడును.

(౧౨) ప్రదర్శన వస్తువులపై అధమము ఇద్దరైనను పోటీయొనర్చనిది బహుమతి యొసగబడదు. కొన్ని వేళలందు ఒకేవస్తువునకుగూడ దాని గుణప్రాముఖ్యతనుబట్టి బహుమతి యొసగబడును. కాని ఈబహుమతిని ప్రసాదించుట పరీక్షాధికారుల వివేచనాజ్ఞానముపై నుండును.

(౧౫) ప్రదర్శనములో ఏవ్యక్తి వస్తువులైనను ఉండుచో ఆవ్యక్తి ఆమూలమునకు పరీక్షాధికారిగా నియమింపబడజాలడు.

(౧౭) వస్తువుల యజమానులు నస్తుప్రదర్శనమంతమగు వరకును ఎట్టి వస్తువైనను ప్రదర్శనశాలనుండితీసికొనిపోజాలరు. తోటమాలి లేక ఇతర వ్యక్తులు రాత్రి ౮ గంటలకుముందు ప్రవేశించి ప్రదర్శనవస్తువు నిక్షిప్తయించుచు అగుపడిన వరుసకు వారు ప్రదర్శన శాలనుండి గెంటింపబడుదురు.

(౧౮) ప్రదర్శన వస్తువుల సంరక్షణకు ఈసంఘము తగినప్రయత్నముచేయును. అందుపైనను ఆవస్తువులకేమైన నష్టముగలిగిన సంఘము దాని బాధ్యత వహించదు.

బహుమానముల పట్టిక

మొదటి తరగతి-ఆకులుగల మొక్కలు

క్రమ	వివరములు	తొట్టెసంఖ్య	మొదటి బహుమానము	రెండవ బహుమానము
౧	శృంగారమునకై నుంచునట్టి మొక్కల కొరకు ప్రదర్శనశాలలో ౩౦౦ చదరపు అంగుళముల స్థలము నిర్దేశింప బడును.		రు ౧౫	రు ౧౦
౨	ఖర్జూర (Palm) వృక్షసముదాయము ౧౨ జాతులవి.	౨౪	౧౦	౭
౩	ఫర్న్సు (Ferns) ౬ విధలవి.	౨౪	౬	౪
౪	క్రోటనులు (Crotons) ప్రతివిధము దిరొకొక మొలక.	౨[illegible]	౬	౪
౫	కోల్యాసు (Coleus) ౨౪ లేక దీని కన్న హెచ్చు మంచివిధములవి.	౨౪	౩	౨
౬	రెక్సుబెగోనియా(RexBegonias) ఆరు లేక అంతకన్న హెచ్చువిధములవి	౧౨	౫	౩
౭	౪ నుండి ౬ గ్రూప్పులలో లేనట్టి ఇతర జాతులగు ఆకులుగల మొలకలు	౧౨	౪	
౮	విలువగల ఆకుల మొలకల లోని ప్రతియొక్క జాతిలో నొకటి	౬	౫	

నః—౧ సంఖ్య గ్రూపు:- ఈగ్రూపు యొక్క అన్ని మొలకలలో శృంగారమే ముఖ్యముగా చూడబడును. ఇంతేకాకవాని స్వరూపమునుగూడ చూడబడును, ఈగ్రూపుకొరకు స్థలము ఏర్పాటు చేయబడును.

౩ నుండి ౮ గ్రూపు వరకు — ఇవిమంచి చిగురున్నట్టివిగా నే మాత్రమునుండినచో ప్రదర్శనములోచేర్చుకొనబడును. వీనివట్టి క యొకటి వీనిని పంపునప్పుడే పంపవలయును

రెండవ తరగతి-రెండేండ్లకన్న హెచ్చు కాల ముండునట్టి

తొట్లలోని పూలమొక్కలు

౧	పెద్ద గులాబు మొలకలు ౧౨ విధములవి	౧౨	రు ౮	రు ౫
౨	చిన్న గులాబు మొలకలు ౧౨ విధములవి	౧౨	రు ౬	రు ౪
౩	సాధారణ గులాబు మొలకల సమూహము ౨౦ విధములవి	౨౦	రు ౮	రు ౫
౪	డబల్ జెరేనియం (DoubleGeraniums) [illegible] లేక అంతకన్న హెచ్చు తీరులవి	౧౨	రు ౫	రు ౩
౫	సింగల్ జెరేనియం(SingleGeraniums) ౬ లేక అంతకన్న హెచ్చు విధములు	౧౨	రు ౫	రు ౩
	ఐవీ లీవ్డు జెరేనియం (Ivy-leaved-Geranium) డబల్ లేక సింగల్ నాలుగు లేక హెచ్చువిధములు	౧౨	రు ౫	రు ౩
౭	ష్రబ్ బెగోనియా(ShrubBegonia) అనేకవిధములు	౧౨	రు ౫	రు ౩
౮	కన్నా (Canna) ౧౨ లేక అంతకన్న హెచ్చు విధములు	౨౪	రు ౬	రు ౪
౯	గుల్నారు (Carnation) అంతకన్న హెచ్చు విధములు.	౧౨	రు ౫	రు ౭
౧౦	సాల్వియా (Salvia) ౬ లేక అంతకన్న ఎచ్చు విధములవి	౧౨	రు ౪	రు ౨
౧౧	సూర్యముఖి (Heliotrope)	౧౨	రు ౫	రు ౩
౧౨	వాయిలెట్సు (Violets)	౧౨	రు ౫	రు ౩
౧౩	సదావికసించు పూల మొక్కలు ౧౮ విధములవి అనగా వర్బీనా (Verbena) తీగమల్లె (Jasmine) క్రిసంథమం (Chrysanthemum) హిబిస్కసు (Hibiscus) టాబెర్నె మోంటనా (Tabernæmontana) కొరొనరియా (Coronaria) గార్డినియా(Gardenia) ఓలీండర్ (Oleander) ప్లంబగో (Plumbago) పాయిసెటియా (Poisettia) రస్సెలియా (Russelia) మిస్ట్రెల్మాస్ డేసీ (Mis-chælmas Daisy) ఆంజెలోనియా (Angelonia) గెర్బెరా (Gerbera) ఇంపాటీన్సు (Inpatiens) హైడ్రేంజియా (Hydrangea) మొదలగునవి.	౧౬	రు ౬	రు ౪
౧౪	పూలుగల చెట్లు, తీగెలు తొట్లలో పెరిగినవి	౧౨	రు ౫	రు ౩

నోటు:—భూమినుండి తీయబడిన చెట్లకన్న తొట్లలో మొలపింపబడిన చెట్లకే ప్రాముఖ్యత యీయబడును.

౧౪౮ గ్రూపులో పైన వివరింపబడిన వానిలో చేరనట్టియు బాగుగ పెరిగినట్టియు చెట్లు చేర్చుకొనబడును.

పూల యొక్క సామాన్య, లేక ప్రత్యేక సమూహము యొక్క శృంగార మినుమడించుటకు గాను ఫెర్న్ (Fern) లేక ఇతర ఆకుల చెట్లను వాడవచ్చును

మూడవతరగతి-సంవత్సరమున కొకసారి తొట్లలో వికసించు పుష్పములు

౧	ఆస్టరు [Aster] ౪ లేక అంతకన్న హెచ్చు విధములు	౨౪	రు ౫	రు
౨	పింక్సు [Pinks] ౬ లేకఅంతకన్న హెచ్చు విధములు	౨౪	రు ౫	రు ౩
౩	ఫ్లాక్సుడ్రమ్మండి [Phlox Drummondi] ౬ లేక అంతకన్న హెచ్చు విధములు	౨౪	రు ౫	రు ౩
౪	నాసటరియం [Nasturti] లేక అంతకన్న హెచ్చు విధములు	౧౨	రు ౫	రు ౩
౫	సింగిలు పెటూనియా [Single Petunia] ౬ లేక అంతకన్న హెచ్చు విధములు	౨	రు ౫	రు ౩
౬	లోబీలియా [Lobelia]	౧౨	రు ౪	రు ౨
౭	అంటిరినం [Antirhinum] విధములు లేక అంతకన్న హెచ్చు	౨౪	రు ౪	రు ౩
౮	పని [Pansy] ౬ లేక అంతకన్న హెచ్చు విధములు	౧౨	రు ౫	రు ౩

౯ వర్బీనా [Verbena] ౪ లేక అంత ౧౨ రు ౫ రు ౩
కన్న హెచ్చు విధములు
౧౦ స్వీటుపీ [Sweet Peas] రు౧౨ రు ౪ రు ౨
సెలోసియా మరియు కాక్సు రు౧౨ రు ౪ రు ౨
కోంబు [Celosia and coxcomb
ఆరు విధములవి
౧౨ లుపినను [Lupinus] ౧౨ రు ౪ రు ౨
౧౩ గసగసాలచెట్టు [Poppy] ౧౨ రు ౪ రు ౨
౧౪ సంవత్సరమున కొకసారి వికసించు ౧౨ రు ౩
వానిలో ఏదేనియొక జాతి యొక్క ఒక
టి లేక హెచ్చు విధములు
౧౫ నానావిధ విధముల పూల సముదా రు ౩
యము అర్ధమును ప్రతి యొక జానివి
మూడు తొట్లు ఉండవలయును
౧౬ సం వత్సరమున కొకసారి వికసించు ౩౬ రు ౬ రు ౪
ఇతర పుష్పములు ౯౨ విధములు

నోటు:— భూమినుండి తీసినవానికన్న తొట్లలోనే పూయింపబడు పుష్పములకు ప్రాధాన్యత యొసగబడును.

౧౬ వ గూపులో మంచి పూలే చేర్చ వలయును.

నాలుగవ తరగతి—చెట్టునుండి తెంపిన పూలు

క్రమాంకము	వివరములు	మొదటి బహుమానము	రెండవ బహుమానము
౧	వికసించిన పుష్ప సముదాయము ౧౨ లేక అంతకన్న హెచ్చు జాతులవి	రు ౪	రు ౨
౨	హిందూదేశ సువాసన పుష్పములు ఆకుల సముదాయము	రు ౫	—
౩	స్వీటుపీ (Sweet pea) అధమము ఆరు వేర్వేరు విధములవి. ప్రతియొకటి దాని యొక్క ఆకులతోసహా ౧౨ శాఖలు	రు ౫	రు ౩
౪	గులాబు పుష్పములు ౧౨ వేర్వేరువిధములవి	రు ౪	రు ౨
౫	గులాబు పుష్పముల సముదాయము వేర్వేరు తొట్లలోగల ౧౮ లేక అంతకంటె హెచ్చు విధములవి.	రు ౪	రు ౨
౬	గుల్నారు(Carnation) ౬ విధములు	రు౪	రు ౨
౭	ఇతరజాతి పుష్పములు అధమము ౬ విధములు వేర్వేరుగా నుండవలయును.	రు ౪	రు ౨
౮	బటను హోలు (Buttonholes) ౬	రు ౩	
౯	స్ప్రేస్ (Sprays) ౩	౩	
౧౦	పుష్పగుచ్ఛము (Hand-Bouquet)	రు ౪	రు ౨
౧౧	షావరుబొకెటు (Shower-Bouquet)	రు ౪	రు ౨
౧౨	సువాసనగల పుష్పహారము	రు ౬	రు ౪
౧౩	పాత్రములలో పూలు మొదలగునవి శృంగారించుట	రు ౫	రు ౩
౧౪	తట్టలలో పూలు మొదలగునవి శృంగారించుట	రు ౫	రు ౩
౧౫	పుష్పములతో స్త్రీలచే శృంగారింపబడిన మేజా	రు ౮	రు ౬
౧౬	బట్లరు లేక తోట మాలిచే శృంగారింపబడిన మేజా	రు ౫	రు ౩

నోటు:— ఆవ గ్రూపున ప్రదర్శనపు మేజాలపై వేర్వేరుగా ప్రదర్శించవలయును.

౧౫, ౧౬ గ్రూపులలో మేజాపై కత్తి, ముల్లు, మఱి యితర ప్రదర్శనా వస్తువులచే అనగా రిబ్బను మొదలగువానివిగా యుండకూడదు.

పుష్పములు స్త్రీయోద్యాన వనములవియేనుండు నిర్బంధము లేదు. కాని రాష్ట్రేతర పుష్పము లగు వరుసకు మేజా శృంగారించినవాడు బహుమానము పొందజాలడు.

ఐదవ తరగతి—పండ్లు

౧	కమలాలు ౫౦ పండ్లుగల ఒక తట్ట	రు ౧౦	రు ౬
౨	,, మోసంబి [Mosambi] ,,	౧౦	
౩	ప్యూమెలో [Pumelo] ౪ పండ్లు	౧౦	౬
౪	పుల్లనిమ్మ (Limesour)౧౦౦ పండ్లుగలఒకతట్ట	౮	౪
౫	దానిమ్మ ౨౪	౮	౪
౬	జామ ౧౦౦ పండ్లుగల ఒక తట్ట	౬	౪
౭	అరటి పండ్లు ౪ విధములవి ఒక్కొక గెల	౧౦	౬
౮	అంజూర పండ్లు ౫౦ పండ్లుగల ఒక తట్ట	౧౦	౬
౯	బొప్పాయి పండ్లు ౬ పండ్లు	౮	౪
౧౦	రేగు ,, రెండు సేర్లు	౬	౪
౧౧	సపోట ,, ౫౦ పండ్లుగల తట్ట	౧౦	౬
౧౨	కమరకు ,, ౨౫ ,, ,,	౬	౪
౧౩	సీతారామ ఫలము ,, ,,	౬	౪
౧౪	నారికేళము ,, ఒక గెల	౮	౪
౧౫	ద్రాక్ష ,, ఆరు గుచ్ఛములుగల చిన్న తట్ట	౧౦	౬
౧౬	ఖర్జూర ,, రెండు గెలల ఒక తట్ట	౧౦	౬
౧౭	పైన వివరింపబడిన పండ్లుకాక నింకేవైనను అనగా సేపు [Apple] ఆడూ [Peach] స్ట్రాబెరి [Strawberry] నిమ్మ, చకోత్రి, దబ్బకాయ, పెలగ పండు, బేలంబూ	౬	౬
౧౮	అన్ని విధములైనపండ్లుప్రతిదానియొక్క ఒకతట్ట	౩౦	౨౦

నోటు: తోటమాలీలచే పంపబడిన ఫలములను ముందును, తదుపరి వ్యాపారులచే పంపబడినవియు పరీక్షింపబడును. ఒక వేళ సాధ్యమగుచో వేర్వేరు పరీక్ష కూడ చేయబడును.

ఆఱవతరగతి—కూరగాయలు

1	బీటురూటు [Beet root] ౨౫ గల నొక తట్ట.	రూ 5	రూ3
2	ఆర్టిచోకు జెరూసలం [Artichoke Jerusalem] ౧౨ గల ఒక చిన్నతట్ట.	5	3
3	ష్టుం దేశీ [Turnip Local] ౨౫ గల నొక తట్ట.	5	3
4	,, విదేశీయము ,,	5	3
5	దేశీ ఉల్లెంగడ్డ ,,	3	2
6	విదేశీయ ,, ఒకదజను ప్రతి విధము	3	2
7	మిర్యపు కాయలు పెద్దవి [Capsicum] ౨౫ గల ఒక తట్ట	5	3
8	,, [Chillies] ఒకతట్ట	3	2
9	జాజురుగడ్డ దేశీయ విదేశీయము, ప్రతిది ౨౫	5	3
10	దుక్కడకాయ (విదేశీ, ప్రతివిధము ౨౦	3	2
11	,, [దేశీ] ఒక చిన్న తట్ట	3	2
12	మటరు [Peas] [విదేశీ] ప్రతి విధమువి సగముతట్ట	5	3
13	,, [దేశీ] ఒక చిన్న తట్ట.	5	3
14	గోబీ(Cabbages) ౧౨	4	3
15	గోబీపువ్వు(Cauli flowers)౧౨	3	3
16	సెలరీ[Celery) ౧౨	4	2
17	దోస కాయలు ౬	3	2
18	వంకాయలు[విదేశీ] ప్రతివిధమువి ౧౨	3	2
19	,, [దేశీ] ,, ఒకచిన్నతట్ట	3	2

[తొమ్మిదవ పుటచూడుడు]

గోలకొండపత్రిక
ప్రమోదూత నామ సం॥ర మాఘ బ॥ ౧౨
శనివారము

ద్వితీయ ఆంధ్రమహాసభ

అధ్యక్షుల నియామకము.

ఫర్వరి ౨౯-౩౦-౩౧ తేదులలో దేవరకొండయందు జరుగనున్న ద్వితీయ ఆంధ్ర మహాసభకు శ్రీయుత బూర్గుల రామకృష్ణారావు బి. ఏ. బి. ఎల్ గారు అధ్యక్షులుగా వరింపబడినట్లు ఆహ్వాన సంఘకార్యదర్శిగారి ప్రకటన వలన తెలియుచున్నది.

శ్రీయుత రామకృష్ణారావుగారు మహబూబు నగరము జిల్లాలోని బూర్గుల గ్రామవాస్తవ్యులు, వతందారులు, దేశముఖులు. ఆంధ్ర, ఆంగ్ల, ఉర్దూ, పార్సి మహారాష్ట్ర భాషలలో సమానమైదుష్యము గలవారు. ఉత్తమ విమర్శకులు, వక్తలు. ఆంధ్రమునందు సరసముగా కవిత్వమును చెప్పగల సమర్థులు. ప్రజాహితైక కార్యములందు అకుంఠితమైన భక్తి శ్రద్ధలతో పనిచేయు స్వభావముగలవారు. రాష్ట్రాభివృద్ధితో బాటు ఆంధ్రుల యొక్క అభివృద్ధికై కృషి సలుపవలెనని ఉత్సాహముగలవారు.

వీరు హైద్రాబాదులోని నైజాం కాలేజియందు ఇంటరుమీడియేటు పరీక్షవరకు జదివి అటుపైన ఫర్గుసన్ కాలేజిలో పట పరీక్షకు జదివి అత్యుత్తమముగా గడతేరిరి. ఆంగ్లేయ భాషాసాహిత్యమునందు వీరు ప్రథములుగా ఉత్తీర్ణులైరి. వీరికి విద్యార్థివేతనము ఎల్. ఎల్. బీ పరీక్ష జదువునిమిత్తము ఒసగబడెను. విద్యార్థి దశయందుండినప్పటి నుండియే రాష్ట్రము యొక్క క్షేమమునకు సంబంధించిన సమస్యలను విమర్శనాదృష్టితో పరిశీలించి పత్రికలకు వ్యాసములను వ్రాయనారంభించిరి. సేటు సిహాలసింగుగారు "హైద్రాబాదు టుడే" అను శీర్షిక క్రింద వ్రాసిన వ్యాసములను పరిశీలించి "దక్కనీ-హిందూస్థానీల" సమస్యను వీరులేవదీసి ముల్కీల పక్షమున వాదించిరి. నాటినుండి రాష్ట్రాభివృద్ధి, భాషాభివృద్ధికి సంబంధించిన వ్యాసములెన్నియో స్వాభిప్రాయ విశేషములతో, విమర్శనా నైపుణ్యముతో వ్రాసి ప్రచురించిరి.

వీరికి వయస్సు ప్రస్తుతము రమారమి ౩౨ సంవత్సరములు. యువకభావములు గలిగియున్నను శాంత స్వభావులు. ఏవిషయమైనను కూలంకషముగా విచారించి విచక్షణచేయగల సమర్థులు.

న్యాయవాది వృత్తినారంభించిన తరువాత శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయ కార్యదర్శిత్వ భారమును విషమ పరిస్థితులందు వహించి రజతోత్సవమును దిగ్విజయముగా జరిపిరి. హైద్రాబాదులో ఆంధ్రుల సమావేశమంత ప్రశస్తముగా నిర్వహింపబడుటయే వీరి కార్యతత్పరతను జాటుచున్నది. రెండు సంవత్సరముల నుండి కేంద్ర సంఘ సభాసదులుగా నుండి పనిచేయుచున్నారు.

ఇట్టి విద్యాప్రియులు, బహుళభాషావిదులు, ఆంధ్రసాహిత్యజ్ఞాన సంపన్నులు విమర్శకులు, వక్తలు, కవీశ్వరులు ప్రజాహితకార్యదీక్షాపరులు, యువకులు, శాంతిస్వభావులు, రాష్ట్రము యొక్కయు ఆంధ్రుల యొక్కయు సర్వతోముఖాభివృద్ధియే ఆదర్శముగా గల శ్రీయుత రామకృష్ణారావుగారు ద్వితీయ మహాసభాధ్యక్షత వహించి ఆంధ్రుల అభివృద్ధికి మార్గమేర్పరుచునట్టి ద్వితీయ సోపానమును జయప్రదము నొనర్చెదరు గాక యని మేము కోరుచున్నాము.

స్థానికవార్తలు

ఆంధ్రనాయకుల పర్యటనము.

కేంద్రసంఘాధ్యక్షులగు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారును కార్యదర్శులగు శ్రీయుత మాడపాటి హనుమంతరావు పంతులుగారును మహబూబునగరము జిల్లాలోని కొన్ని ప్రదేశములందు పర్యటనము సలిపి ద్వితీయ ఆంధ్ర మహాసభకు ప్రతినిధులను పంపుటకు ఆయా ప్రాంతములలోని ఆంధ్రముఖ్యులను ప్రోత్సహించిరి. షాదేపల్లి తిమ్మాజీపేట బూర్గుల నాగరకర్నూలు అచ్చంపేట మున్నగు గ్రామవాస్తవ్యులు నాయకులకు స్వాగతమొసగి వారి సందేశములను ఆదరపూర్వకముగా సంగీకరించిరి. పై గ్రామములనుండియే గాక పరిసర గ్రామములనుండికూడా ప్రతినిధులు వచ్చెదరన్న నమ్మకము గలదు.

షాదేపల్లి కల్వకుర్తిలో ప్రతినిధులకు సన్మానము జరుగును

మహబూబునగరము జిల్లాపక్షమున కేంద్రసంఘ సభాసదులుగా నున్న శ్రీయుత నారాయణరావువకీలుగారు నిన్నటిదినము కేంద్రసంఘ కార్యాలయమునకు విచ్చేసి దేవరకొండలో జరుగనున్న ద్వితీయ ఆంధ్రమహాసభకు హైద్రాబాదునుండి వెళ్లు ప్రతినిధులు నల్లగొండమార్గమున గాక షాదేపల్లి కల్వకుర్తి మార్గమున వెళ్లునట్లేర్పాటు చేయవలెనని గోరిరి. షాదేపల్లిలోను కల్వకుర్తిలోను అధ్యక్షులకును ప్రతినిధులకును స్వాగతమొసంగి సన్మానించుటకు వారు కోరుచున్నట్లు తెలిపిరి.

గ్రాంటు

ఎక్సెల్సియరు [illegible] సంవత్సరము గ్రాంటు నొసగుట అంగీకరింప బడినది.

పి. డబ్ల్యు. డి.

తామీరాతు శాఖకు దిగువ మొత్తము లొసగబడినవి:

(౧) రాయచూరు జిల్లాలోని హాల్గిరాలో మసీదు కట్టుటకు రు ౯౦౦౦ లు.

(౨) పోలీసు ట్రెయినింగ మహాలులో స్నానపటములు తీయుటకు గాను నిర్మించుటకు రు ౫౯౦౦ లు

(౩) ఐరెడ్డిగూడెము రోడ్డుకుగాను రు ౪౫౫౦౦లు.

(౪) జోగిపేటనుండి సంగ్రపరము (మెదకు) వరకు రోడ్డు వేయుటకు రు ౨౨౬౦౦ లు

(౫) హైద్రాబాదునుండి ఇబ్రహీంపట్నమునకు రోడ్డు వేయుటకు రు ౨౩౨౪౦ లు.

(౬) హైద్రాబాదు నుండి గండిరోడ్డునకు రు ౫౨౩౨౦ లు.

సర్ అక్బరు హైద్రీగారు

వీరు లండనునగరమునుండి ఫిబ్రవరి ౧౨ వ తేది గురువారమునాడు బయలుదేరిరి.

పురపాలకసంఘ సమావేశము

ఈ రాష్ట్రమునుండి వెడలిన రౌండుటేబిల్ సభా ప్రతినిధులకు సన్మానపత్రిక నొసగుటకు తీర్మానింపబడెను

(మా ప్రత్యేక ప్రతినిధి)

ఈ రోజు గురువారము ౯-౩౦ నిమిషములకు రాజా బహద్దరు కొత్వాలు వెంకటరామారెడ్డిగారి యాజమాన్యమున పురపాలక సంఘ ప్రత్యేక సమావేశము జరిగెను. మెంబర్లు (౨౭) గురుసభ్యులలో అధ్యక్షులుకాక (౧౨) గురు సభ్యులు సమావేశములో పాల్గొనిరి.

పురపాలక కమిషనరు కొత్వాలుగారిని అధ్యక్షులుగానుండుటకై తీర్మానము ప్రతిపాదించిరి. దీనిని మౌల్వి ఖలీలుల్లాఖాన్ సాహెబ్ బారిష్టరు బలపరచిరి. అందుపై కొత్వాలుగారధ్యక్ష పదవిని స్వీకరించిరి. ఈ సభలో దిగువ విషయములు చర్చకు వచ్చెను.

రహబరు దక్కను ఫర్వరి ౯ వ తేదినాటి పత్రికలో "హైదరాబాదు ప్రతినిధుల ఆహ్వానావశ్యకత, పురపాలక సంఘమువారి విద్యుక్తము'' అను శీర్షిక క్రింద రౌండు టేబిలుకు యిచటనుండి పోయిన ప్రతినిధులకు పురపాలక సంఘమువారు స్వాగత మొసగవలయుననియు, సన్మానపత్రిక మర్పింపవలయుననియు ప్రధాన వ్యాసములో ప్రకటింపబడెను. అందుపై ఇది ఆచరణీయ యోగ్యమా కాదా యను విషయముపై ఈ సభ సమావేశమయ్యెను.

ముందు అధ్యక్షులు ప్రతినిధులకు స్వాగతమొసగవలయునా? లేదాయని సభ్యులను ప్రశ్నించిరి. అందుపై శ్రీయుత మాడపాటి హనుమంతరావుగారిట్లు తెలిపిరి

"నేను ఇచట రౌండు టేబిల్ సభా ప్రతినిధులకు స్వాగత మొసగుటను వ్యతిరేకించుచున్నాను. వారు అందున్నది రౌండు టేబిలు సభలో మన రాష్ట్ర ప్రజలకు ఏమి లాభములను ఒనగూర్చిరో తెలియలేదు. వారుగూడ నచటను ముచ్చటించి యుండలేదు. వారి పేపర్లో గూడ మాకు తెలియదు. ఈ రాష్ట్రప్రజలను గూర్చి బ్రిటిష్ ప్రధానమంత్రిగారెట్టి సంగతియు తెలుపలేదు. హైనాన్యప్రధాన మంత్రిగారగు సర్ మిర్జా ఇస్మాయిల్ గారు తాము సభయందున్నపుడు ప్రజాసామాన్యమునకు తాము ఎటి పోరు కొరకు [illegible] అచట యున్నవారు కార్యములను తెలిపిరి. కాని ఇచట వారట్లు తెలుపలేదు. వారిచటికి విచ్చేసిన పిమ్మట వారొనర్చిన ఘనకార్యములు తెలిసిన పిమ్మట అవి ప్రజాహిత కార్యములగుచో మనము వారిని సన్మానించవచ్చును."

తరువాత, అధ్యక్షులు కొన్ని రహస్య విషయములు చర్చింపవలసియున్నవని మా ప్రతినిధిని బయటకు పంపిరి.

తుదకు సన్మానపత్రిక నొసగుటకు తీర్మానింపబడెను. సన్మానపత్రికను సిద్ధపరచుటకు దిగువ సభ్యులు నియమింపబడిరి.

౧ నవాబు జావీదు యూర్జంగు బహద్దరు
౨ ఖలీలుల్లాఖాన్ సాహెబ్ బారిష్టరు
౩ రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు ఓ. బి. ఇ., కొత్వాలు
౪ పురపాలక సంఘ కమిషనరుగారు
౫ మౌల్వి హైదరొద్దీన్ సాహెబ్

వీరు సన్మానపత్రమును సిద్ధపరచిన పిమ్మట ప్రభుత్వము యొక్క ఆమోదమునకు పంపి సమ్మతి గైకొందురు

(౨) ఇదివరలో నొక సమావేశములో సంఘాధికారములను నిర్ణయించుటకు గాను మహారాజా బహద్దరుతో విన్నవించుటకై ప్రతిపాదింపబడి యుండెను. ప్రభుత్వమువారి ద్వారా దరఖాస్తు నంపబడెను. అదరఖాస్తు సంఘకార్యదర్శుల సమ్మతముతో పంపబడెను. అందుపై ప్రభుత్వమువారు పురపాలకసంఘ కార్యదర్శికి సంతకముతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపు పద్ధతి కారణమే చట్టము ద్వారా గలదో తెలుపవలయునని [illegible] సంఘ ప్రధాన కార్యదర్శికి తన సంతకముతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపు పద్ధతి కొరకు [illegible] తీర్మానింపబడెను. సుమారు గం ౧౧ [illegible] సభ ముగిసెను.

భారత దేశాదాయములో సంస్థానముల భాగము

ప్రత్యేక సంఘమువారు తెలిపిన అంకెలు

భారత ప్రభుత్వమువారికిని సమాచార ప్రభుత్వముల విషయములలో బ్రిటిషు ఇండియాకును, సంస్థానముల యొక్క సంబంధమును గూర్చి తెలుపుటకు గాను ప్రత్యేక సంఘము గత సంవత్సరము ఆగస్టు నెలలో నియమింపబడెను. దీనికి రంగూను సుంప్రీం కోర్టు జడ్జి నియమింపబడిరి. అధ్యక్షులు [illegible] సభ్యులు [illegible]

ఈ సంఘమువారు ఆర్థిక విషయములను గూర్చి దిగువ సమాచారము విశదీకరించిరి:—

భారత దేశము యొక్క మొత్తము సుంకముల ఆదాయము రు ౪౧,౪౭,౫౦౦౦౦ దీనిలో సంస్థానముల భాగము [illegible] ౨,౫౦,౪౦౦౦ లు ఎగుమతి పన్నులో [illegible] లు హిందూస్థానము యొక్క మొత్తము ఉప్పు మీద ఆదాయము రు ౧౫,౯౮,౫౦౦౦ లు సంస్థానముల భాగము రు ౨,౭౦,౨౦౦౦ లు పెట్రోలు, పట్టిసూదు మున్నగువాని మొత్తము ఆదాయము రు౭౦,౨౦,౦౦౦ లు సంస్థానముల భాగము ౧౫౪౮,౦౦౦ లు. మొత్తము తపాలా రాబడి [illegible] లు సంస్థానముల భాగము రు ౧౧౧,౨౦౦౦ లు.

భారత ప్రభుత్వము సంస్థానములకు చెల్లించు పన్నుల మొత్తము రు ౭౭,౦౪,౦౦౦ లు ఈ మొత్తము సమిష్టి ఆదాయమునకు సరిపోవును.

సంస్థానముల యొక్క సైనిక వ్యయము (౧) సంస్థానముల సైన్యముల రు ౨,౩౧,౭౧,౦౦౦ లు. (౨) సైనిక ఇతర ఖర్చులకు రు ౧౫౪,౧౦౦౦ లు కలవు

భారత సంస్థాన ప్రజల సభ

సంస్థాన ప్రజల హక్కులు స్పష్టపరచవలయును

భారత సంస్థాన కార్యనిర్వాహకసభవారు ౮ ఫిబ్రవరి నాడు బొంబాయిలో సభ గావించి దిగువ తీర్మానములను అఖిల భారత కాంగ్రెసు వర్కింగు కమిటీవారికి పంపిరి.—

1 మోతీలాల్ నెహ్రూగారి నిర్యాణమునకు ఈ సంఘము నెహ్రూ కుటుంబమునకు సానుభూతి తెలుపు.

2 నూతన రాజ్యాంగ విధానములో సంస్థాన ప్రజలకు ప్రాతినిధ్యము ప్రత్యక్షమైనదిగా నుండవలెను. అనగా బ్రిటిషు ఇండియాలో నున్నట్టువంటి ప్రాతినిధ్య ముండవలెను గాని, సంస్థానాధిపతుల నియోజకులు పనికిరాదు.

3 సంస్థాన ప్రజలహక్కులు స్పష్టముగా నిర్వచింప వలెను.

4 రాబోవు ఫెడరల్ విధానమున సంస్థాన ప్రజల స్థానమును విచారించుటకు ఒక మహాసభను బొంబాయిలో సమావేశ పరుపవలె. నీ ఉపసంఘము నియమింపబడినది

అఖిల భారత ముస్లిం సభ

ఈ సభ కార్యనిర్వాహక సభ సమావేశము మహామ్మదు యిస్మాయిలు ఖాన్, సాహెబ్ యాధిపత్యమున సమావేశమయ్యెను. ఢిల్లీలో నిటీవల నిబంధన తీర్పరమునకు ప్రధాన మంత్రి ప్రకటన సమ్మతము గాదనియు, ఢిల్లీ సభ తీర్మానము [illegible] విధానమునకు భేదమున్నందున అంగీకారయోగ్యము కాదనియు, తమ హక్కులు సురక్షితము [illegible] రాజ్యాంగ విధానమున సమ్మతము గాదనియు, ప్రత్యేక ప్రాతినిధ్యమును కోరుకొనుచు సభవారు [illegible] తీర్మానములు కావించినారు.

కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానములు

కరాచీలో కాంగ్రెసు మహాసభ మార్చినెల ౨౯, ౩౧ తేదీల యందు జరుగును

కాంగ్రెసు వర్కింగు కమిటీ ఫిబ్రవరి ౧౨ వ తేదీన అలహాబాదులో ఆనంద భవనమందు జరిగెను. సభ్యులలో డాక్టరు సత్యపాలు, శార్దూల్ సింగు గారలు తప్ప మిగత వారందరును వచ్చియుండిరి. పండిత మోతీలాల్ గారి కీర్తిశేషులైనందుకు సంతాపము తెలుపుచు మహాశ్యాసక తీర్మానము చేయబడెను.

రాబోవు కాంగ్రెసు మహాసభ కరాచీలో జరుపుటకును, విషయ నిర్ణాయక సభ మార్చినెల ౨౬, ౨౭ తేదీలయందును, మహాసభ మార్చినెల ౨౯, ౩౧ తేదీల యందును జరుపుటకును తీర్మానింపబడెను. ఇంతియకాక ప్రస్తుత అసాధారణ పరిస్థితు లనుసరించి వర్కింగు కమిటీకి గల ప్రత్యేకాధికారముల ప్రకారము ఈ నెల చివరనుండి ప్రతినిధుల ఎన్నికల గూర్చి రాష్ట్రీయ సంఘములను ఆజ్ఞాపనటకై అధ్యక్షుల కధికార మొసగబడెను

స్వర్గీయ పండిత మోతీలాల్ నెహ్రూగారి

ప్రథమ శ్రాద్ధ దినము.

గాంధీ మహాత్ముని యాజమాను వారము పరలోకగతులైన పండిత మోతీలాల్ నెహ్రూగారి ప్రథమ శ్రాద్ధదినము అనగా ౧౫ ఫిబ్రవరి ౧౯౩౧ కు సరియగు ౧౩ ఫర్వర్ది ౧౩౪౦ ఫ. ఆదివారము నాడు ౯ గంటలు ౪౫ నిముషములకు గోలిగూడెములోని వామన నాయకుగారి గృహమునుండి ఒయాలు దేవడి బజారులోని సర్వజాతీక (దేవిదీవాన్ కెందస్వామితో కూడ) దరకు నిశ్శబ్దముగా ౫ గంటలకు ఊరేగింపు చేయును. అంతట నమస్కారముతో తీర్మానము అమలులో గా ౬ గంటలకు అంగీకరింపబడును.

ఈ సమయమున శ్రద్ధగల దేశీయ సోదర సోదరీమణులందరు సరిగా ౭౦ ఈ [illegible] గంటలకు పూర్వమే వామన నాయకుగారి గృహమున చేరగలరని ప్రార్థన

౧ వామన రామచంద్రనాయక్

౨ శ్రీనివాసరావు శర్మ ౩ హనుమంతరావు

౪ రాజకృష్ణ [illegible] ౫ చందూలాల్

ఉత్తర క్రియల ప్రాముఖ్యత

మహాత్మా గాంధీగారి ప్రకటన

ఫిబ్రవరి ౧౯ వ తేదీని డి. ఆర్. పండిత మోతీలాల నెహ్రూగారి ఉత్తరక్రియలు జరుగుచుండుటచే ఆనాడు భారతీయులు కీర్తిశేషుల గౌరవార్థము దిగువ విధముగ అనుసరించుటకు గాంధీమహాత్ముడు ప్రకటన గావించెను:—

౧. ఆనాడు పనులన్నిటిని విడిచి ప్రతివాడును దేశసేవకొరకు తమ శక్తిని వినియోగింపవలయును.

౨. ఉపవాసముచే మనశ్శుద్ధియు, దేహశుద్ధియుం గలుగునను విశ్వాసము గలవారు ఆనాటి సాయంత్రమువరకు ఉపవాసదీక్ష నవలంబింపవలయును.

౩. నాటి మధ్యాహ్నము ౩ గంటలకు అన్నిచోట్ల బహిరంగ సభలు సమావేశపరుపవలయును.

౪. సభాసదులందరును జాతీయ పతాకమును ధరించి మౌనముద్ర నవలంబించి వెళ్లవలయును.

౫. సభలో మౌనముగా నుండవలయును.

౬. అధ్యక్షుడు దిగువ ప్రమాణమును చదువ దానిని అందరును అనువదింపవలయును

> కీర్తిశేషులును, పూజనీయులునునగు పండిత మోతీలాల నెహ్రూగారి త్యాగమును భక్తితో స్మరించుటకిచట కూడితిమి. కాన పూర్ణ స్వరాజ్యము పొందుటకుగాను పూర్వముకంటె నధికముగా జీవితముల నర్పింప ప్రమాణ మొనర్చుచున్నాము.

దీనిని నెరవేర్చుటకు దిగువ పద్ధతు లవలంబింపవలయును:—

౧. మత్తు పదార్థములను త్యజించి ఇతరులను త్యజించుటకై ప్రోత్సాహపరచుట.

౨. ప్రజలు మత్తుపదార్థములను విసర్జించునంతవరకు మత్తుపదార్థ విక్రయశాలల ముందు అహింసా పికెటింగు చేయుట.

౩. విదేశవస్త్ర దుకాణముల ముందు కూడ పికెటింగు చేయుట.

౪. ప్రతిదినము రాట్నముపై దేశ శక్తికై దారము తీయుట.

౫. ఈనాడు ఖద్దరును కొనుట, అమ్ముట.

౬. సత్యాగ్రహనిధికి కనీసము ఒక దినాదాయము నైన నొసగుట.

౭. శుద్ధ ఖద్దరునే కట్టుట. మిల్లు బట్టలను కూడ ధరింపకుండుట.

౮. ఇవికాక నింక స్వార్థత్యాగము చేయుట.

ఆనాడు పనులను విసర్జించుట ముఖ్యము. దీనికి బలవంతము కూడదు. అందరును సమావేశముపై సభలు జరుపుట. ఇందు గావింపబడిన తీర్మానములను కాంగ్రెసు సంఘములవారుగాని, జిల్లా కాంగ్రెసు సంఘములవారుగాని సంపుడు అనగా కార్యక్రమము సంగ్రహముగా ప్రధాన కార్యాలయమునకు పంపవలయును.

వివిధవార్తలు

డిల్లీ స్థాపనోత్సవము

నూతన డిల్లీనగర స్థాపనోత్సవము ౧౦ వ తేదీనాడు విజయవంతముగా జరిగెను. కెనడా దక్షిణాఫ్రికా నూజీలాండు ఆస్ట్రేలియా దేశములు నాలుగు స్తంభములను బహుమతిగా పంపిరి ఆయాదేశముల రాజప్రతినిధులు అధికారపత్రములను పంపిరి రాజప్రతినిధిగా ఆవిష్కరించిరి వారి [illegible] పోవుసందర్భమున ౩౧ ఫిరంగులు ప్రేల్చబడెను

నాయకుల సంభాషణలు

కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యులకును రౌండుటేబిలు సభా ప్రతినిధులకును సంభాషణలు జరుగుచున్నవి ఫలిత మింకను తెలియలేదు

శాసనసభ అల్లరులు

పండిత మోతీలాలు నెహ్రూగారి కీర్తిశేషులైన సందర్భమున ఫిబ్రవరి ౯ వ తేదీనాడు సమావేశమైన భారత శాసనసభలో సంతాప తీర్మానము గావింపబడి ఆనాడు సభ ఆపివేయబడెను పలువురు సభ్యు లాక్షేపించిరి

శిక్ష

'అభ్యుదయ' సంపాదకునకు, ఆరుమాసములు, అపరాధము [illegible] విధింపబడెను

అరెస్టు

ఈనెల ౧౦వ తేదీనాడు బందరులో మోతీలాలు గారి పటమును ఊరేగించుచుండగా [illegible] అరెస్టు చేయబడిరి

బ్రిటిషు ప్రతినిధి వర్గము

రౌండుటేబిలు మహాసభయొక్క బ్రిటిషు దేశ ప్రతినిధులు రాబోవు మార్చినెల రెండవవారమున హిందూదేశమునకు వచ్చుటకు నిశ్చయించిరి. లోకసభ [illegible] ౧౨ గురు బ్రిటిషు ప్రతినిధుల మండలియే [illegible] ఇండియా మంత్రులకు [illegible] పలు పత్రికలు [illegible] ప్రకటించుచున్నవి

నోటీసు

నైజాం యిలాకా గోపాలపేట సంస్థానములో చేరిన తూముకుంట గ్రామములో [కంసలి బత్తులు] నారం దాసు శ్రీరంగయ్యలు ఆయన కుమారుడు అచ్చయ్యగారు నన్ను వివాహము చేసుకొని కాపురముచేయుచు లోకుల [illegible] చెప్పినమాటలను నమ్మి నేను వ్యభిచారము చేసినానని నారాయక్క సొమ్ములు చీరెలు అన్నియు తీసుకొని యింటిలోనుంచి వెడలగొట్టినాడు నేను యిప్పుడు మాతల్లి గారి యింటిలోనున్నాను తిరుగ అతనికి వివాహమునకు గాను కులస్థులలో ఎవరైన పిల్లను యిచ్చిన యెడల నేను చేయు వ్యవహారములకు వారు బాధ్యులై యుండురని సమస్తమైన వారికిన్ని తెలియ పర్చడమైనది యిదిగాక తూముకుంటలోవున్న యిల్లును ఎవరైనను కొన్నను తాకట్టు వుంచుకొన్నను చెల్లనేరదని తెలియ చేయడమైనది

నారందాసు కిష్టమ్మ
మొ. తూముకుంట
గోపాల్ పేట సంస్థానము.

H E H The Nizam's State Railway

మహాఘనత వహించిన నిజాం స్టేటు రైల్వే

ప్రకటన

౧౮౯౦ సంవత్సర ఇండియన్ రైల్వే ఆక్టు ౦ సెక్షను ౫౫ నిబంధనల ప్రకారము మహాఘనత వహించిన శ్రీ నిజాంస్టేటు రైల్వే హైదరాబాదు బి. జి. (నాంపల్లి) స్టేషనునందు ౧౯౩౧ ఫిబ్రవరి ౧౬ వ తేదీ సోమవారమునాడు ౧౧ గంటలకు ఏ. ఎం. [illegible] వేలము వేయబడును.

చీఫు కమర్షియల్ మేనేజరు ఆఫీసు	(అనుమతిచే)
	ఇ. ఎం. [illegible]
సికింద్రాబాదు	చీఫు కమర్షియల్
౧౦—౨—౧౯౩౧	మేనేజరు

(౫ వ పేజి తరువాయి)

20	నోల్ఖోలు [Knolkhol] రెండు విధములవి ప్రతివిధమువి ౧	3	2
21	ఉల్లిగడ్డ రెండు విధములవి ఒక్కొక చిన్న కట్ట	3	2
22	సీమవంకాయలు [Tomatoes] ప్రతివిధముకు ఒక్కొక కట్ట	5	3
23	ఆనిగెపుకాయలు ౬	4	2
24	బెండకాయలు ఒక చిన్న కట్ట	3	2
25	మొగజొన్న [Sugar Corn] ఒక డజను	3	2
26	ఆలుగడ్డలు ఒక కట్ట	6	4
27	దేశీయ్య విదేశీయ కూరల సమూహము	5	3
28	బీరకాయలు ౧౨	3	2
29	నేతిబీరకాయలు ౬	3	2
30	పొట్లకాయలు ౬	3	2
31	రత్నపురిగడ్డ ఒక కట్ట	3	2
32	చామగడ్డ ఒక సమూహము	3	2
33	కూరగాయల సమూహము } ౧౨ లేక అంతకన్న హెచ్చు విధముల ప్రతివిధము ఒక కట్ట	8	5

నోటు:—తోటమాలీలచే పండింపబడిన కూరగాయల పరీక్ష ముందును వ్యాపారులవి తరువాతయును జరుగును. సాధ్యమగువో ప్రతివారివి వేర్వేరుగ పరీక్ష చేయబడును.

—

పదవతరగతి.—శృంగారింపబడిన శకటములు.

నంబరు	వివరములు	మొదటి బహుమానము	రెండవ బహుమానము
౧	శృంగారింపబడిన మోటారుబండ్లు	రు ౧౫	౧౦
౨	,, ,, స్త్రీల పైకిళ్ళు	రు ౧౨	౬
౩	శిశువుల తోయుడు బండ్లు	౬	౪

నోటు:— ఈ అన్ని గ్రూపులలోను పుష్పములచే శృంగారింపబడిన వానికే ప్రాముఖ్యత యొసగబడును. కాగితములు మున్నగు వానితో చేయబడు కృత్రిమ పుష్పములు వాడరాదు. అలంకారమునకై ఉపయోగించు వస్తువులు అనగా రిబ్బను మున్నగునవి పుష్పముల సౌందర్యమును హెచ్చించునవిగ నుండవలయును కాని సౌందర్యమును తరుపు పట్టించవిగ యుండరాదు.

ప్రతిగ్రూపులోను కనీసము నలుగురు పోటీచేయువారు లేకున్న అవి ప్రదర్శింపబడవు. ఇట్టివానిగూర్చి ముందే ప్రకటింపబడును.

—

కుక్కుటశాఖా నిబంధనలు

౧. ఈప్రదర్శనములో, విజాతీయాస్ట్రేలియులోని కోడిపుంజులు కోడిపెట్టలు కోడిపిల్లలు గుడ్లు మాత్రమే ప్రదర్శింపబడును.

౨. ఈ ప్రదర్శనమునందు చేరదలచువారు యొసగు దరఖాస్తులు నిర్ణీత ఫారములపైననే యుండవలయును. ప్రతి దుల కాను వ కు రెండు ఫారములుండును. వానితో నొకటి ఉంచుకొనబడును. రెండవది క్రమసంఖ్య వేసిన యనంతరము దరఖాస్తుదారునకు తిరిగియివ్వబడును. ఇట్టి ఫారములు హైదరాబాదు తోటపంటల ప్రదర్శన జెనరల్ సెక్రటరీ గారి నుండి పొందవచ్చును. వీరి కార్యాలయము హైదరాబాదు స్టేషన్ రోడ్ గల వ్యవసాయశాఖా కార్యాలయమునందే గలదు.

౩. కుంత యీ ప్రవేశపత్రములు పై దినాంకము ౧౩౨౦ ఫర్వర్దీ ౧౩౨౦ ఫసలీకి సరియగు ౧౫ వ ఫిబ్రవరి ౧౯౧౧ వరకు అందవలయును

౪. ప్రదర్శింపబడు ప్రతిపక్షికి కట్టుటకుగాను సంఖ్యగలబిళ్ళ దానిని కాలుకు కట్టుటకై ప్రతియొక యజమానికి నొసగబడును. యజమానులు ప్రదర్శింపబడు తమ పక్షులకు ప్రదర్శనశాలలో చేర్చుటకు ముందు వాని నిర్ణీత సంఖ్యల బిళ్లలు కాళ్లకు సురక్షితముగా కట్టవలయును. అట్టి సంఖ్యగల చీట్లే వాని పంజరములకు కట్టవలయును.

౫. పక్షులను ప్రదర్శనశాలలో చేర్చుటకు ముందు వెటర్నరీ సర్జనుతో వాని పరీక్ష చేయించవలసి యుండును.

౬. పక్షులను శాఖాసంఘము (Section committee) ప్రదర్శనశాలలో ప్రవేశపెట్టును. ప్రదర్శింపబడునట్టి పక్షులన్నిటిని ౨౭ వ ఫర్వర్దీ ౧౩౨౦ ఫసలీకి సరియగు ౨౮ వ ఫిబ్రవరి ౧౯౧౧ నాటి ౮ గంటలకు పూర్వము యజమానులు తాము స్వయముగానైనను, లేక తమ యుద్యోగులద్వారనైనను ప్రవేశపెట్టవలయును.

౭. ఏపక్షులైనను ౨౯ వ ఫర్వర్దీ ౧౩౨౦ ఫసలీకి సరియగు ౨ వ మార్చి ౧౯౧౧ నాటి సాయంత్రము మూడుగంటలకు పూర్వమే ప్రదర్శనశాలనుండి తీసివేయబడజాలవు.

౮. యజమానులు తమ పక్షుల ఆహారమును తామే యేర్పాటు చేసికొనవలయును. ప్రదర్శనాసంఘము నీటి ఏర్పాటు మాత్రమే చేయును.

౯. ప్రదర్శనశాలలో పక్షులను చేర్చిన వరనుండి సాధ్యమగునంత వరకు వాని రక్షణ సదుపాయము లొనర్చబడును. దానిపైనను ఒకవేళ నేపక్షికైన గాయమేకాని నష్టమేకాని సంభవించినచో దానికి ప్రదర్శనాసంఘము బాధ్యత వహింపదు. ఈ షరతులకు లోబడనియెడ యజమానులు తమ పక్షులను ప్రదర్శనాశాలకు చేర్చజాలరు.

౧౦. పక్షుల యజమానులచేతనే గాని వారి సేవకుల చేతనే గాని తోటయొక్క ఏదేని భాగములకైనను, గోడలకైనను, గుడారము లేక గృహములు మొదలగు వానికైనను, నష్టము వాటిల్లిన దానిని భరించుట వారి విధ్యుక్తధర్మమగును.

౧౧. వస్తువులయొక్క పోటీజరుగుచున్న సమయమున ప్రదర్శనమునకై పక్షుల దెచ్చిన వ్యక్తి ప్రదర్శనశాల లోనికి ప్రవేశించుటకు అనుమతి యొసగబడదు.

౧౨. యజమానుల నామములు వారియొక్క పక్షులకు పరీక్షముగిసిన పిమ్మట కట్టబడును.

౧౩. ఏదేని తరగతిలో నలుగురికంటె తక్కువంది ప్రవేశకులున్నచో నాతరగతిని దానికి సమానమగు నింకొక తరగతిలో చేర్చుటకును, లేక ఆ తరగతిని తీసివేయుటకును, లేక నలుగురు, నలుగురికన్న హెచ్చు ప్రవేశకులు చేరియుండనట్టి షరతుపై నింకేదైన తరగతిని హెచ్చించుటకును సంఘమునకు అధికారము గలదు.

౧౪. పోటీ సమయమున పక్షులను చేతులలో తీసికొని పరీక్షింపబడును. కాని వాని సంతానముగూర్చి దృష్టియుంచుకొనబడును.

౧౫. బహుమానములలో ఏదేని వెనక యొసగుటయు లేక నగదు రొక్క మొసగుటయు సంఘముయొక్క వివేచనాజ్ఞానముపై యుండును. అయినను బహుమానములతోపాటు సర్టిఫికేటులు కూడ యొసగబడును.

౧౬. దాతలొసగునట్టి గిన్నెలు (Cups) ను ఇతర బహుమానములును, ప్రత్యేక సముదాయముల (Groups) కొసగబడును. దీనిగూర్చి ముందు ప్రకటింపబడును.

౧౭. ఏపక్షియైన పూర్ణబహుమానము పొందుటకర్హత లేకున్నచో బహుమానము నసగు తగ్గించేయు అధికారము పరీక్షాధికారులకు వంకయుండి యుండును.

౧౮. ఏదేని బహుమానమును లేక మొత్తము బహుమతులను ప్రదర్శింపబడు పక్షులు పొందకున్న అవివేయు నధికారము పరీక్షాధికారులకు చెందియుండును.

౧౯. రు ౫౦, రు ౨౫ ల ప్రత్యేక బహుమతులు ౧౨ వ తరగతిగాక తక్కిన అన్ని తరగతులలోని వస్తువులకై హెచ్చుగుణములు (Marks) పొందినవారికే యొసగబడును.

౨౦. తగిన మొత్తము ఉన్నచో ప్రపత్తికైనను దాని అసాధారణ ప్రాసిద్ధ్యతను బట్టి నిర్ణయ బహుమానము కన్న హెచ్చు మొత్తము పరీక్షాధికారి యొసగ వచ్చును.

౨౧. ఒకవేళ ఎవరికైన దేనిగూర్చి నైనను ఆక్షేపణ యుండు వరుసకు ప్రదర్శనము జరుగుచున్న దినములలోనే తెలుపవలయును.

౨౨. గొప్పజాతుల పక్షులలో ఆర్పింగ్టన్సు {Orpingtons} ర్హోడ్ ఐలాండురెడ్సు [Rhode Islands reds] సస్సెక్సు (Sussex) వ్యానుడట్ (Wyandotte) ప్లీమాత్ రాక్ (Plymouth Rock) బ్రహ్మ (Brahma) కొచ్చిను (Cochin) లు గలవు.

౨౩. "చిన్న" అను పదమునకు ఆరునెలల లోపువయసుగల పెట్ట లేక పుంజు అని అర్థము.

౨౪. త్రయము [ఒక పుంజు, రెండుపెట్టలు] వేర్వేరు పంజరములలో ఉంచవలయును. ఒక్కొక్కటిగా చేర్చబడిన పక్షులు త్రయములో చేర్చబడజాలవు.

౨౫. ఈ నిబంధనలలో లేని ఇతర విషయములగూర్చి పరిష్కరించు అధికారము కమిటీకే యుండును.

౨౬. ఈ ప్రదర్శనమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరములు హైద్రాబాదు ఉద్యానవన కోళ్ల ప్రదర్శన జనరలు సెక్రటరితో జరుపవలయును

బహుమానముల పట్టిక

క్రమసంఖ్య	తరగతులు,	బహుమానము మొదటిది	రెండవది	మూడవది
	మొదటి తరగతి.			
1	తెల్లకాళ్ల కోడిపెట్ట [WhiteLeg-horn Hen]	15	10	6
2	,, ,, పుంజు	15	10	6
3	,, ,, చిన్న పెట్ట	10	6	3
4	,, ,, చిన్న పుంజు	10	6	3
	రెండవ తరగతి.			
1	బ్లాకుమినోర్కా పెట్ట Black Minorca	15	10	6
2	,, పుంజు	15	10	6
3	,, ,, చిన్న పెట్ట.	10	6	3
4	,, ,, చిన్న పుంజు	10	6	3
	మూడవ తరగతి.			
1	ఆర్పింగ్టన్ {Orpington} [అన్ని జాతులవి] పెట్ట	15	10	6
2	,, ,, పుంజు	15	10	6
3	,, ,, చిన్న పెట్ట	10	6	3
4	,, ,, చిన్న పుంజు	10	6	3
	నాల్గవ తరగతి.			
1	ర్హోడు ఐలాండు {Rhode Island} పెట్ట	15	10	6
2	,, ,, పుంజు	15	10	6
3	,, ,, చిన్న పెట్ట	10	6	3
4	,, ,, చిన్న పుంజు	10	6	3
	ఐదవ తరగతి.			
1	ఇతర సాధారణ జాతుల [light breeds] పెట్ట	15	10	6
2	,, ,, పుంజు	15	10	
3	,, ,, చిన్న పెట్ట	10	6	3
4	,, ,, చిన్న పుంజు	10	6	3
	ఆరవ తరగతి.			
1	ఇతర విలువగల జాతుల [heavy breeds] పెట్ట	15	10	6
2	,, ,, పుంజు	15	10	6
3	,, ,, చిన్న పెట్ట	10	6	3
4	,, ,, చిన్న పుంజు	10	6	3
	ఏడవ తరగతి.			
1	అసీలు [Aseel] పెట్ట	15	10	6
2	,, ,, పుంజు	15	10	6
3	,, చిన్న పెట్ట	10	6	3
4	,, ,, చిన్న పుంజు	10	6	3
	ఎనిమిదవ తరగతి.			
1	సాధారణ జాతి (Light Breed) లో మేలైనపెట్ట లేక చిన్న పెట్ట	15		
2	,, ,, పుంజు లేక చిన్న పుంజు	15		
	తొమ్మిదవ తరగతి			
1	విలువగల జాతిలో (Heavy Breed) మేలైనపెట్ట లేక చిన్న పెట్ట	15		
2	,, పుంజు లేక చిన్నపుంజు	15		
	పదియవ తరగతి			
1	సాధారణ జాతిత్రయము (ఒక కోడి పుంజు రెండు పెట్టలు) (Best lightBreed trio)	30		
	పదకొండవ తరగతి			
1	విలువగల జాతి యొక్క త్రయము (ఒక కోడిపుంజు రెండు పెట్టలు) (Best heavy breed trio)	30		
	పన్నెండవ తరగతి			
1	తెల్లని మేలైన గ్రుడ్లు ౧౨	5		
2	రంగుగల మేలైన గుడ్లు ౧౨	5		

సెంట్రల్ బేంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

ఏర్పాటు మూలధనము రు. ౩,౩౬,౨౬,౭౦౦
చెల్లింపబడిన మూలధనము రు. ౧,౬౮,౧౩,౨౦౦
రిజర్వుడ్ అండు కాంటెన్జెన్సీ ఫండు రు. ౭౬,౨౦,౦౦౦

హెడ్ ఆఫీసు:—బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.
స్థానిక శాఖలు —హైదరాబాదు, సికింద్రాబాదు.

కరెంటు డిపాజిట్స్.—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీసిక్కాముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచు కొనవచ్చును.

సేవింగు బ్యాంకు డిపాజిట్స్.—లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలీ సిక్కాములయందును ఉండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు ౩౹ రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సంవత్సరమునకు నూటికి 4 గూ వడ్డీ. ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్స్డ్ పారు అండు డిపాజిట్స్ —

నిలువ పెట్టుబడి మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుంచునట్లైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు, ఓవర్ డ్రాఫ్ట్స్, క్యాష్ క్రెడిట్లు: తగిన జమానతుమీద అందరికి తగినవడ్డీ ప్రకారమివ్వబడును. స్టర్లింగ్ డ్రాఫ్ట్స్ టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్స్: నేరుగా హైదరాబాద నుండి యివ్వబడును. బంగారుకడ్డీలు: 10 తులములు లేక 5 తులముల బరువు కలవియు చక్రవర్తిగారి ముద్రలు గలవి అమ్మబడును.

సేఫ్ కస్టడీ: ముద్రవేసి పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగానుంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. ప్రతి విధమైన బ్యాంకు కార్యములు జరుప బడును.

ఆయుర్వేద ఔషధములు ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందును ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద ఫార్మసీల శాస్త్రీయ ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింప బడును.

రోగ వివరములు వ్రాసిపంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదరత్న డాక్టరు అర్జ రు ఎం. డి. పి. గారి సలహా ప్రకారము మందులు పంపుదుము.

వివరములకై జవాబు కార్డు వ్రాయవలయును, ఔషధములకై ఆర్డరిచ్చువారు కొంత సొమ్ము అడ్వాన్సుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో
౧౯౨ మార్కెటు రోడు హైదరాబాదు (దక్కన్.)

దక్కన్ హెయిరాయిల్ (రిజిస్టరుడు)

ఇది దేశీయపరిశ్రమలలో ప్రథమ శ్రేణిక్కెకగన్న తలనూనె, దీని లాభములను గమనించి విఖ్యాతులగు డాక్టరు వైద్యులును, శాస్త్రిరావులును, దేశ విదేశ ప్రముఖులును, సర్టిఫికెట్లు నొసంగియున్నారు. బెంగుళూరు ప్రదర్శనమున స్వర్ణపతకము బహుమానముగ నొసగబడినది. ఈ నూనెయొక్క దినదినాభివృద్ధి గాంచి ఎందరో దీనిని చేయుటకు ప్రయత్నించిరి. ఇంకను చేయుచున్నారు. కనుక మా మాట నొసవచ్చిన నకిలీ నూనెలనుండి జాగ్రత్త పడుటకు "దక్కన్ హెయిరాయిల్" పేరును, ఇరువురు స్త్రీలు గీతల వస్త్రము లతో కూర్చుండియున్న పటముగల ట్రేడ్ మార్కును, పరిశీలించవలయును. నాలుగుడ్రాముల సీసా ప్రతిపోస్టు ఖర్చులుగాక ౧౪ అణాలకు లభించును.

మేనేజరు దక్కన్ హెయిరాయిల్ కంపెనీ
పురానాహవేలీ వెనుక హైదరాబాదు.

మావద్ద హార్మోనియములు క్యామెరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫొటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. బిమల్‌గీకర్ గౌలిగూడెం పుత్లిబౌలి హైదరాబాదు

కృష్ణార్జున సంవాదము లేక గయోపాఖ్యానము

పారిజాతకవియు తిమ్మరుసుమల్లుడును
౪ వందల సంవత్సరముల క్రిందటి కవి యునునగు నాదెండ్లగోపమంత్రిచే ప్రణీతము.

ద్విపద కావ్యము

పుటలు— (౮౦) వెల. (౦-౪-౦ ..
శ్రీ శేషాద్రి రమణ కవులచే పీఠిక వ్రాయబడినది
దొరకు స్థలము—గోలకొండబుక్ డిపో తూప్రబజారు దక్షిణహైదరాబాదు

గోలకొండ బుక్ డిపో

౧ రెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౮-౦
౨ సంక్షేపోద్ధరణము	౦-౧౦-౦
౩ పంచముల చరిత్ర	౦-౮-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౦-౮-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ శ్రీకంఠి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ క్షయవ్యాధి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములుచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.
కొల్లకుబూలియ్యతులు నూటికి రు ౩ లు.

గోలకొండ బుక్ డిపో
౧౯౦౯, తూప్రబజారు హైదరాబాదు (దక్కన్)

రాత్రింబగలు మోటారు టాక్సీలులభించును
కరీం మోటారు టాక్సి
ఘ. న. ౫౫౫౭ నాంపల్లిస్టేషన్ రోడు హైదరాబాదు

మేలైన ఎలక్ట్రిక్ సామానులు సరసమైన ధరలకు దొరుకు స్థలము:—

ఎం. సత్తయ్య జనరల్ మర్చంట్
తూప్రబజారు అంగ్రేజి పోలీసుస్టేషనువద్ద
హైదరాబాదు (దక్కన్)

వర్తకులందరిచే
విక్రయించబడుచున్నది.
ఆతంకనిగ్రహ మాత్రలు.

ప్రపంచమందంతటను ప్రసిద్ధిబడసినది. మొదడులంపటములబద్ధకము, మానసిక, శారీరక బలహీనత మొదలగునవి దీనిచే నివారింపబడును.

32 మాత్రలుగల బుడ్డి 1-కి ధర రు. 1-0-0.
పూర్తి వివరములు గల మాకు కాట లాగు నకై వ్రాయుడు.
ఇనాం ! కామశాస్త్రము. ఇనాం ! !

ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే మద్రాసు.

ఆంధ్ర బుక్కు డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా రూ	౨౪ ౦ ౦
,, అర్ధ సం॥ చందా ౧౨ ౮ ౦ త్రైమాసిక చందా రూ	౬ ౪ ౦
ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా రూ	౬ ౧౨ ౦
భారతి సచిత్రమాస పత్రిక సం॥ చందా	౬ ౦ ౦
హిందూలా (ధర్మశాస్త్రము)	రూ ౬ ౦ ౦
తిరుగుడు పెండ్లి సవిత	రూ ౧ ౦ ౦
ఆత్మకథ మహాత్మా గాంధిగారి జీవితము	౧ ౦ ౦
నిత్యము ముద్రింపబడిన మహాత్మగాంధిగారి చిత్రములు	౦ ౪ ౦

మావద్ద సమస్త గ్రంథములు దొరుకును పుస్తకములను ౧౦ కం గా తెప్పించుకొనువారు సగము సొమ్ము ముందుగ మనియార్డరు ద్వారా పంపవలయును పుస్తకముల కొరకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయనిచో ... వ్రాయబడదు.

నా. గోపీకిశనరెడ్డి అండుకో
౧౬౬ గోషామహల్ పెద్దగడియారము దొరకు హైదరాబాదు దక్కన్.

REG No N 45

REG. No. M. 2185

గోలకొండపత్రిక
ట్రూపు బజారు హైద్రాబాదు దక్కన్.
సంవత్సరము చందా

	రు. ౭-౦-౦
అర్ధ ,,	౩-౮-౦
విడి పత్రిక	౦-౦-౮

Printed and published by G Ramakrishna Reddy at Golkonda Power Press Hyderabad, Editor K. Balakrishna Reddy